::: "సుందరకాండ పఠనం" - శ్రీ అన్నమాచార్య సంకీర్తన ::: (15.05.2021)

01. పల్లవి : అన్నిటికిని ఇది పరమౌషధము ।
వెన్నుని నామమే విమలౌషధము ॥ ॥ అన్నిటికి ॥

02. చరణం : చిత్త శాంతికిని శ్రీపతి నామమే ।
హత్తిన నిజ దివ్యౌషధము ।
మొత్తపు బంధ విమోచనంబునకు ।
చిత్తజ గురుడే సిద్ధౌషధము ॥ ॥ అన్నిటికి ॥

03. చరణం : పరిపరి విధముల భవరోగములకు ।
హరి పాద జలమే ఔషధము ।
దురిత కర్మముల తొలగించుటకును ।
మురహర పూజే ముఖ్యౌషధము ॥ ॥ అన్నిటికి ॥

04. చరణం : ఇల నిహపరముల ఇందిరా విభుని ।
అలరి భజింపుటె ఔషధము ।
కలిగిన శ్రీ వేంకటపతి శరణమే ।
నిలిచిన మాకిది నిత్యౌషధము ॥ ॥ అన్నిటికి ॥

- - -